నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | ఏప్రిల్ 01, 2025 | www.navatelangana.com

అల్లా దీవెనలతో..

అందరికీ సకల శుభాలు కలగాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ, ధార్మిక చింతన కలయికనే రంజాన్ మాసం విశిష్టత అని, మనిషిలోని చెడు భావాన్ని, అధర్మాన్ని, ద్వేషాలను రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. రంజాన్ పండగ ఎంతో పవిత్రమైన పండగ అని మతసామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పీ. వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిథున్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిజె బెనహర్, అవేజ్, ఏర్పులనాగరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన ఎస్పీ

- బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాను ఎస్పీ డీ. జానకి, సోమవారం. సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. శాంతి భద్రతలు, ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రంజాన్ పండుగను జిల్లాలో శాంతియుతంగా, హర్షోల్లాసంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుం టున్నా రన్నారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పండుగ సందర్భంగా ఈద్గా, మసీదులు, ప్రధాన కూడళ్ల వద్ద అదనపు బందోబస్తును ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విభాగం అప్రమత్తంగా పని చేయాలని సూచిం చారు. ప్రజలెవరైనా అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలు గమ నించినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపు కోవాలని ఆకాంక్షించారు. అన్ని మతాలకు చెందిన ప్రజలు పరస్పర సహకారం, సామరస్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ వేళలో ప్రజలు పోలీసులకు సహకరించి, నియమాలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తారని, ఎవరైనా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఉన్నా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ మహేష్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ వెంకటేష్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఐజాజుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



నవ తెలంగాణ - బాలానగర్

నెల రోజులపాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం చేస్తూ సోమవారం ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీల పరిధిలోని ఇది గల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అలైవలై జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాసం ఉంటూ రంజాన్ వేడుకలను దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకున్నారు. బాలానగర్ మండలంలోని ముస్లిం సోదరులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ - నవాబ్‌పేట

రంజాన్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు కాకర్లపహడ్, గురుకుంట, మరికల్, కొల్లూరు, చౌడూర్, కాకర్జాల గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ ఉపవాస దీక్షలు ముగించుకుని భక్తిశ్రద్ధలతో సోదరభావంతో ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లిం మత పెద్దలు పండుగ విశిష్టతను తెలియజేస్తూ సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లింలకు పలు రాజకీయ పార్టీల నాయకులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పవిత్ర ఆరాధనలకు, క్రమ శిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని సోదర భావంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

హుండీ లెక్కింపు



నవతెలంగాణ - మిడ్జిల్

మండల కేంద్రంలోని ఓడిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆరు నెలలకు సంబంధించిన ఆలయ హుండీని లెక్కింపు చేశారు. రూ. 24,500లు వచ్చినట్లు చెప్పారు. దేవాలయానికి వచ్చిన రూపాయలు దేవాలయ అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, విజయ్ కుమార్, ఆలయ పూజారి, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా కొనసాగుతున్న..

కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు

- ఎస్ ఎల్ బీ సీ, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్‌లోతేటి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎస్ ఎల్ బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహా యక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీ ఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. ప్రస్తుతం టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్‌ను 13630 మీటర్ల నుంచి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతి రోజు అత్యధిక సామ ర్థ్యం గల పంపుల ద్వారా బయ టికి పంపించేస్తున్నట్లు తెలిపారు.

సహాయక బృందాలు ప్రతి నిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. సహాయక సిబ్బంది పండు గలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొ నడం అభినందనీయమని, వారి స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటున్నామని ప్రత్యేక అధికారి వివరించారు. ఈ సమా వేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డీ ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







కుంటుపడుతున్న అభివృద్ధి

- రోడ్లపైనే మురుగు
- ఇబ్బందుల్లో గ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- ఖరారుకానిజెడ్పీటీసీ,ఎంపీటీసీల రిజర్వేషన్లు
- నువ్వా నేనా అన్నట్లుగా యువకులు
- రిజర్వేషన్‌ల కోసం ఎదురుచూపు





నవతెలంగాణ - బాలానగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సర్పంచులు పదవిలో ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. ప్రస్తుతం అధికారుల పాలన ఉండటంతో గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రంగానే కొనసాగుతోంది. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో 12 ఎంపీటీసీ స్థానాలు ఒక జెడ్పీటీసీ స్థానం. ఏడాదిన్నర నుంచి మండల అభివృద్ధి కార్యాలయంలో కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అయినప్పటికీ ప్రజా ప్రతినిధుల పాలన అయితే గ్రామాలలో సమస్యలు పరిష్కారమవుతాయి. గ్రామ కార్యదర్శి కేవలం గ్రామాలలో పర్యటిస్తున్నా సమస్యలు పరిష్కరించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ ఖరారు చేస్తే ఏ రిజర్వేషన్ వస్తుందని యువత రిజర్వేషన్‌ల కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో బాలానగర్ మండలంలో ఎంపీపీ స్థానం మహిళకు దక్కింది. జెడ్పీటీసీ స్థానం గిరిజన మహిళకే కేటాయించారు. ప్రస్తుతం రిజర్వేషన్ మారుతుందా లేదా అని ఆయా గ్రామాల నాయకులు ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరం ఎంపీపీ స్థానం బీసీకి రావచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జెడ్పీటీసీ స్థానం జర్నల్ వచ్చే అవ కాశాలు కనిపిస్తున్నట్లు తెలిసింది. ఈ రెండు సీట్ల కోసం యువకులు రిజర్వేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. బాలానగర్ మండలంలోని గుండేడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాల యం ఎదుట ఆరు నెలల నుంచి రోడ్డుపైన మురు గునీరు ఏరులై పారుతున్నప్పటికీ అధికారులు పట్టించు కోకపో వడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మురుగుతో పలు ఇబ్బందులకు గురవుతున్నామని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. గ్రామ కార్యదర్శికి మండల విస్తీర్ణ అధికారికి దీప్తి ఇంజినీర్ దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం శూన్యం. ఆరు నెలల నుంచి రోడ్డుపై మురుగు పారడంతో రోడ్డు గుంతల మ యంగా మారింది. బాలానగర్ జాతీయ రహదారి నుంచి వీరన్న పల్లి తండా వరకు కోటి యాభై లక్షల విలువ చేసే బీటీ రోడ్ మరమతులు నోచుకోకపోవడంతో గుత్తులన మయమై ముద్దాయి చెరువు వద్ద ఎస్టీ ట్రైబల్ హాస్టల్ వద్ద మొక్కుబడిగా పనులు నిర్వహించడంతో వాహనదారులు, ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా .. అధికారుల అలసత్వమా ఎందుకు రోడ్డు పనులు జరుగడం లేదని వివిధ గ్రామాలకు చెందిన ప్రయా ణికులు అంటున్నారు. గుండెడు. నేరేళ్లపల్లి, ఉడి త్యాల, వీరన్న పల్లి, నవబ్‌పేట వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



నవ తెలంగాణ - మిడ్జిల్

మండల కేంద్రంతో పాటు, వాడ్యాల్, బోయిన్పల్లి, రాణి పేట, కంచనపల్లి, వెల్గొమ్ముల, వేముల, మసి గుండ్లపల్లి తదితర గ్రామాలలో సోమవారం రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో ముస్లింలు నిర్వహించుకున్నారు. 30 రోజుల నుంచి ఉపవాస ప్రార్థనలు ఉంచి ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికీ ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదుల వద్ద, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, సీపీఐ(ఎం), ఎమ్మార్పీఎస్ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడ ఈద్గాల దగ్గర పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల మూరు జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, మాజీ జెడ్పీటీసీ గౌస్ రబ్బాని, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ మహమ్మద్ గౌస్, మాజీ సర్పంచ్ రఫీ, మాజీ ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్య క్షులు నాయకులు సంపత్ కుమార్ విజయ్ కుమార్, ముస్లిం మత పెద్దలు, బురానోదిన్, మహబూబ్, సాదిక్ ఖలీల్, సలీం, ఉస్మాన్, రజాక్, నబి, జబ్బార్, రషీద్, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ - నవాబుపేట

యన్మన్ గండ్ల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి సేవలు చిరస్మరణీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. సోమవారం వెంకటేష్, పోలీస్ యాదయ్య, ఆశన్న, రంజిత్ గౌడ్, కోస్గి వెంకటయ్య, కొన్నింటి బాలయ్య కన్మకల్ల శేఖర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌ను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. సోమవారం ప్రిన్సిపాల్ మద్దిలేటి రిటైర్మెంట్‌గా తన సేవలు చివరి రోజు కావడంతో సమాచారం అందిన వెంటనే అక్కడ వచ్చి తమ కళాశాలలో విద్యార్థులకు అందించిన విద్యాబుద్ధులు గుర్తుచేసుకున్నారు. కళాశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1995సంవత్సరంలో లెక్చరర్‌గా తిమ్మాజిపేట కళాశాలలో పనిచేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో, మద్దూర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసానని గుర్తుచేశారు. తాను 2008-2016 వరకు ఎనిమిది సంవత్సరాల పాటు పనిచేసి తిరిగి ఇదే కళాశాలలో ఎనిమిది నెలలపాటు పనిచేస్తూ నేటితో రిటైర్మెంట్ అయిన కూడా తన సేవలను విద్యార్థులకు అందించి రేపటి భావిభారత పౌరులను తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మఖ్సూద్, శివ, ఆంజనేయులు, సురేష్,కృష్ణయ్య,రామస్వామి, రమేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు సన్మార్గంలో నడవాలి

- మేరమ్మ గుడి నిర్మాణానికి రూ. 50వేల వితరణ
- కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్



నవ తెలంగాణ - మిడ్జిల్

గిరిజనుల ఆరాధ్య దైవమైన మేరమ్మ సేవాలాల్ భక్తి మార్గంలో నడవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, సంతు సేవాలాల్ మండల అధ్యక్షులు జరుపుల శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని మంగలిగడ్డ తండా గ్రామ పంచాయతీలోని మొదలుకుంట తండా మేరమ్మ సేవాలాల్ గుడి నిర్మాణం కోసం మం డల కేంద్రంలో సోమవారం రూ. 50వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు తమ పిల్లలందరినీ చదివించుకోవాలని, చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. గిరిజనులు చాలామంది అమ్మాయిలను చదువుకు పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు జటావత్ మల్లేష్, జటావత్ నాను నాయక్ ,జటావ శ్రీను, మోతిలాల్, రమేష్, శ్రీను, లక్ష్మణ్, మధు, మహేష్ , మహిళలు రంగ్లీ ,కమ్లి , తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

- కూతురు ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన తల్లి

నవతెలంగాణ - నవాబ్‌పేట

మండలంలోని తిమ్మయపల్లి గ్రామానికి చెందిన యువతీ పొట్టయ్యగారి లావణ్య (19) మార్చి 29న శనివారం నుంచి కనబడటం లేదని తల్లి మంగమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తల్లి మంగమ్మ 26వ తేదీన తన రెండో కూతురు దగ్గరకు వెళ్లడంతో చిన్న కూతురు లావణ్య ఎవరూ లేని సమయంలో చెప్పకుండా బయటికి వెళ్లిపోయిందని, ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియడంలేదని, తన కూతురును ఆచూకీ కోసం వెతికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది .ఈ సందర్భంగా తల్లి మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రం తెలిపారు.



సీసీ కెమెరాలు ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జామియా మసీదులో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను సోమవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు రక్షణ కోసం ముస్లింలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ గీత సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయుబ్ ఖాన్, మహేందర్ రెడ్డి ,అరుణ్ కుమార్, శ్యామ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ సతీమణి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం తుంకుంట గ్రామంలో నిర్వహించిన రాధమ్మ దశదిన కర్మకు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, గంట్రవుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, కోడేరు సింగల్ విండో డైరెక్టర్ మహేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ రెడ్డి, దేవునితిరుమలాపురం మాజీ సర్పంచ్ వి. సత్యం హాజరై రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

విగ్రహ ప్రతిష్ఠోత్సవానికి ఆహ్వానం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఏదుల మండలం చెన్నారం గ్రామంలో ఏప్రిల్ 11,12,13,14 తేదీల్లో యాదవుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌడేశ్వరిదేవి విగ్రహ ప్రతిష్ఠోత్సవాల్లో పాల్గొనాలంటూ సోమవారం చెన్నారం గ్రామస్తులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, ఉత్సవ కమిటీ నాయకులు గంగనమోని చిన్న రాములు, బాతుల ఆశన్న, పూడూరు బాలయ్య, కోడూరు చిన్నయ్య, కోడూరు మహేష్, బత్తుల మల్లయ్య, బత్తుల మద్దిలేటి, బత్తుల సంజీవ్, అప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కడుపునిండా అన్నం పెట్టడమే ధ్యేయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు శాశ్వతంగా ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది రోజు హుజూరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల మంది తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో మొత్తం 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన దాదాపు 2,8 కోట్ల మంది లబ్ధిదారులు అదేవిధంగా కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం వల్ల వాటి సంఖ్య 3,10 కోట్లకు చేరిందని వీరికి అందరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని , అంతేకాక గతంలో పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యంతో దోపిడీ చేసిందని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయిన కూడా పట్టించుకోలేదన్నారు. కిలో పది రూపాయల నుంచి 20 రూపాయలకు దొడ్డు బియ్యం బ్రోకర్లు,దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లులో రీసైక్లింగ్ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

అసంపూర్తిగా.. రైతు వేదిక

- పనులు పూర్తి చేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న రైతులు, వ్యవసాయాధికారులు
- పనులు పూర్తి చేయాలని రైతులు, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-వీపనగండ్ల

పంటల సాగులో రైతులకు విస్తృతంగా సేవలందించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని 14 గ్రామపంచాయతీలకు గాను వీపనగండ్ల, కల్వరాల, బొల్లారం, తూముకుంట గ్రామాల్లో రైతు వేదికలు నిర్మాణం చేపట్టారు. వీపన గండ్ల, కల్వరాల, బొల్లారం గ్రామాల్లో నిర్మాణాలు పూర్తికాగా తూంకుంట గ్రామంలో 2021 సంవత్సరంలో రూ.22 లక్షల వ్యయంతో రైతు వేదిక నిర్మాణం చేపట్టగా కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వ్యవసాయాధికారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైతు వేదిక క్లస్టర్‌లో నాగర్లబండ తండా, సంపత్‌రావుపల్లి, సంగినేనిపల్లి కొండూరు గ్రామాల పరిధిలో 3500 మంది రైతులు ఉన్నారు. ఆయా గ్రామాల పరిధిలో 7000 ఎకరాల సాగుభూములు ఉన్నాయి. రైతువేదికలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ల ఏర్పాటు చేపట్ట లేకపోవడంతో ఎండా కాలంలో నిర్వహించే శిక్షణా తరగతులకు హాజరైన రైతులకు ఫ్యాన్లు లేకపోవడంతో ఎండవేడి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏఈఓ ఉండడానికి అదనపు గది నిర్మించినా వెంటిలేటర్లకు రాడ్లు కిటికీలు ఏర్పాటు చేయలేదు. వాటర్ ట్యాంక్, కరెంటు బోర్డులు, ఆన్‌ఆఫ్ స్విచ్లు పెట్టకుండా వదిలేశారు. వ్యవసాయం సంబంధించిన రికార్డులు, పరికరాలు గదిలో భద్రపరచుకోవాల్సి ఉంటుంది. మూత్రశాల, మరుగుదొడ్లు నిర్మించినా వాటికి తలుపులు ఏర్పాటు చేయకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. రైతు వేదికలో బండలు కూడా సరిగా వేయకపోవడంతో పగుళ్లు ఏర్పడ్డాయి. రైతు వేదిక పక్కలో కంప చెట్లు పొదలుగా ఏర్పడడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగులో మెలుకువలపై అవగాహన కల్పించేందుకు కోసం ఏర్పాటు చేసే అవగాహన సదస్సులు ఇతర ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేసేందుకు నిర్వహించే భారం అంతా వ్యవసాయ శాఖ అధికారులపై పడుతుంది. ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణ కోసం విడుదల చేసే నిధులను విడుదల చేయకపోవడంతో సొంత డబ్బుతో కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని అధికారులు అంటున్నారు. రైతుల కోసం నిర్వహించే కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టలేకపోతున్నారు. అసంపూర్తిగా ఉన్న రైతు వేదికకు మొత్తం బిల్లులు కాంట్రాక్టర్‌కు చెల్లించారా లేక చేసిన పనులకు మాత్రమే బిల్లు చెల్లించారా అనే వివరాలు సంబంధిత శాఖాధికారుల దగ్గర స్పష్టత లేదు. రైతు వేదిక నిర్మాణం పూర్తి కాకుండా నే వ్యవసాయ అధికారులు ఎలా స్వాధీనం చేసుకున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. రైతు వేదికకు మొదట్లో రెండు సంవత్సరాలు మెయింటెనెన్స్‌కు రూ.9 వేలు మంజూరు చేసేవారు. మూడు సంవత్సరాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో సొంత డబ్బు ఖర్చు చేస్తున్నామని ఏఈఓలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అసంపూర్తిగా ఉన్న రైతు వేదిక నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌తో తిరిగి పనులను పూర్తి చేయించి రైతులకు ఉపయోగపడే విధంగా చేపట్టాలని క్లస్టర్ గ్రామాల రైతులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



కరెంటు వైర్లు ఇలా..



గ్రిల్స్ లేని కిటికీలు..





మరుగుదొడ్లు..



ఫ్లోరింగ్ ఇలా..



ఫ్యాన్లు లేని హాలు..

జిల్లా అధికారులకు విన్నవించాం



తూముకుంట గ్రామంలోని రైతు వేదిక భవనం పనులు అసంపూర్తిగా వదిలేయడంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. కార్యాలయం గది అసంపూర్తిగా నిర్మించి కిటికీలు ఏర్పాటు చేయలేదు. స్వీపర్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. మెయింటెనెన్స్‌కు నిధులు రావడం లేదు.

- జితేందర్, ఏఈఓ

కూర్చోలేకపోతున్నాం



రైతు వేదికలో కరెంటు లేక పోవడంతో పంటల సాగుపై అవగాహన సదస్సుల నిర్వహించినప్పుడు ఫ్యాన్లు లేక ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

- సాయిలు, రైతు
సంగినేనిపల్లి గ్రామం

కంపచెట్లు తొలగించాలి



రైతు వేదిక భవనం సమీపంలో కంపచెట్లు గుబురుగా పెరగడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయి. మీటింగ్‌లకు వచ్చే రైతులు, అధికారులు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది.

-రాత్లావత్ బబ్లా,
నాగర్లబండ తండా

రైతు వేదిక భవనం పూర్తి చేయాలి



గత ప్రభుత్వ హయాంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు నిర్మించిన రైతు వేదిక భవనం అసంపూర్తిగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

-మౌలాలి, సీపీఎం మండల నాయకుడు



ఆత్మకూరులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సీఐ శివకుమార్



వనపర్తిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ఘనంగా రంజాన్ వేడుకలు

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ -పెబ్బేరు/ వీపనగండ్ల/ ఆత్మకూరు/ మదనాపురం/ వనపర్తి రూరల్

నెల రోజులపాటు ఉపవాసం దీక్షల అనంతరం సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాలు, స్థానిక మజీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు పండగ విశిష్టతను వివరించారు. నమాజు అనంతరం ముస్లింలను ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ తదితర పార్టీల నాయకులు, తదితరులు ఆలింగనం చేసుకొని పండు గ శుభాకాంక్షలు తెలిపారు.



వీపనగండ్ల మండలంలో ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు



మదనాపురం మండలంలో..



ఆత్మకూరులో విందులో పాల్గొన్న నాయకులు



అమరచింతలో ..



పెబ్బేరులో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పెబ్బేరులో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



వనపర్తిలో కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



వనపర్తిలో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



మదనాపురంలో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పేదలకు వరం సీఎం సహాయ నిధి

- ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటేష్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఫోరం ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన దేశమని సత్యనారాయణకు రూ. 33,500, ఉడుత రాములమ్మకు రూ.19వేలు వైద్య ఖర్చుల కోసం మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం ఆయన గ్రామ మాజీ సర్పంచ్ విజయ భాస్కర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాముడు వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్, గ్రామస్తులు చిన్నారెడ్డి, రామచంద్రయ్య గౌడ్, రామన్ గౌడ్, మీసాల కురుమయ్య, జంగం శ్రీను , ఓబుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఏప్రిల్ 12న తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు వనపర్తి నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు 10వ తేదీ రాత్రి 8.00 గంటలకు వనపర్తి డిపో నుండి బయలుదేరి 11వ తేదీ ఉదయం కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, సాయంత్రం వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం రాత్రికి అరుణాచలం చేరుకొని 12వ తేదీ ఉదయం అరుణాచల గిరి ప్రదక్షణ, దర్శనం తర్వాత సాయంత్రం 4 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 13వ తేదీ ఉదయం 4 గంటల వరకు వనపర్తికి చేరుకుంటుందని పేర్కొన్నారు. అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కోసం 9959226289 7995701851, 9676563377, 7382829379 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డి.సి.పి ప్రి. మధుకర్ స్వామి సారథ్యంలో పరమస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్ డి పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా3నుంచి4 నెలల పాటు ఉచిత భోజన వసతితో కూడిన నాణ్యమైన శిక్షణను హైదరాబాద్ లోని శ్రీధర్ సిసిఈ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఇస్తున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందడానికి ఏప్రిల్ 5వ తేదీన రెండు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వివిధ సెంటర్లలో అర్హత పరీక్ష నిర్వహిస్తారు ఇందులో భాగంగా తెలంగాణలోని వనపర్తి, హైదరాబాద్ , అమీర్ పేట్ దిల్ సుక్ నగర్ పరీక్ష కేంద్రాలలో అర్హత పరీక్ష 100మార్కులు గాను90 నిమిషాల సమయం కేటాయించబడింది అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 3 తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలిగ్రామ్ గ్రూప్ ఫాలో కావాలని సూచించారు సందేహాలకు సెల్ నెంబర్ 9542433427 సంప్రదించగలరు

దుండగులను కఠినంగా శిక్షించాలి

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు



నవతెలంగాణ-కల్వకుర్తి

ఉరుకొండ పేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళపై అత్యాచారం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పరిశరాముల తో కలిసి ఆయన మాట్లాడారు. ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడినటు వంటి గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం) కల్వకుర్తి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వివాహిత మహిళ ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై అత్యాచారనికి పాల్పడినట్లు టీవీలలో స్కోరింగ్ సోషల్ మీడియాలో వార్తల ఆధారంగా ఆరు మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసిందని, మిగతా ఇద్దరిని కూడా అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డీఎస్పీని కలిసి వినతిపత్రం ఇవ్వటానికి స్టేషన్‌కు వెళ్ళగా డీఎస్పీ అందుబాటులో లేనందువల్ల పత్రిక ప్రకటన ద్వారా బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా నాయకులు పరశురాములు, చిలుక బాల్‌రెడ్డి, నాయకులు జగన్, విజయ్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఉగాది పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, యువకులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని గెలుపు ఓటములు సహజమని ఆటల పట్ల నిరంతర కృషి ఉంటే గెలుపు సాధ్యమవుతుందని సూచించారు. విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు అలవాటు పడకుండా చదువు, క్రీడల పట్ల సమయాన్ని అధిక శ్రమను చూపాలని, చెడు అలవాట్లు తల్లిదండ్రుల, కుటుంబ గౌరవాన్ని కాపాడవని వారికి చెడ్డపేరు చెడ్డ పేరు తెస్తాయని అందుకు విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు శ్రద్ధతో చదివి పైస్థాయికి ఎదగాలని, క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని గొప్ప క్రీడాకారునిగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మద్దని కురుమయ్య, జెట్టి కురుమయ్య, ప్రదీప్, గ్రామ మాజీ సర్పంచ్ రాధా బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవికుమార్, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చెన్నయ్య, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి.సత్యం, మేకల మల్లేష్, రవీందర్ రెడ్డి, బై రాములు, ఉప్పరి మోహన్, సురేష్ గౌడ్, ముచ్చబోతు శంకర్, ఇరగ దిండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మలో మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నమ్ముకున్న కార్యకర్తలకు తాము ఎప్పుడు అండగా ఉంటామని కార్యకర్తలు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గోపులాపురం గ్రామస్తులు అనారోగ్యంతో మృతి చెందిన తూముకుంట గోపాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా ఉంటానని భవిష్యత్తులో ప్రభుత్వం తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ రెడ్డి, గురుక ఆంజనేయులు, వసంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఉగాది, రంజాన్ పండగల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ చౌటబెట్ల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు టోర్నీలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. సోమవారం ఫైనల్ మ్యాచ్ సాతాపూర్, వైఆర్‌జీ-ఎక్స్ ఐ, జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదటి విజేతగా సాతాపూర్ జట్టు, రెండో విజేతగా చౌటబెట్ల గెలుపొందారు. ఈ టోర్నమెంట్‌కి పూర్తి సహాయ సహకారాలు అందించిన కొల్లాపూర్ యూత్ ఐకాన్ జూపల్లి అరుణ బాబుకి చౌటబెట్ల యూత్ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన చౌటబెట్ల గ్రామస్తులకు, కొల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లకు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంటుకు సహకారం అందించిన పగిడాల శ్రీనివాసులు రెడ్డి, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరికంటి కమలాకర్ రావు, యువ నాయకులు వంగ రాశేఖర్‌గౌడ్‌కు చాటబెట్ల యూత్ ధన్యవాదాలు తెలిపారు.

ఆవిర్భావ సభకు తరలిన డీఎస్పీ నాయకులు



చారకొండ : ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు మండలం కేంద్రం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సభకు బయలుదేరుతున్నామని మండల అధ్యక్షులు చంద్ర శేఖర్ మహరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో అణగారిన వర్గాల రాజ్య స్థాపన జరగాలంటే సబ్బండ వర్గాల వారు ఏకం కావాలన్నారు. ఇప్పటివరకు బహుజన వర్గాలలో ఉన్న నాయకులందరూ బ్రోకర్లుగా ఉండి మన ఓట్లతో వాళ్ల మాత్రమే బతుకుతున్నారని, విద్యా, వైద్యం, ఇల్లు, భూమి కనీస సౌకర్యాలు లేవు. ఇవన్నీ రావాలంటే సబ్బండ వర్గాల రాజ్యం రావాల్సిందే అన్నారు. దానికోసమే బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్రంలోని అన్ని కులాల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతుందని ఇది రాజ్యాధికార సాధనలో పాటుపడుతుందన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మల్లేష్, మహారాజ్, పరశురాములు, అంజన్న, మల్లేష్, విజయ్ ఉన్నారు

శివ కుమార్‌కు మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అభినందన

నవతెలంగాణ -కల్వకుర్తి



పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ చేస్తున్న అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలకు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డును అభినందిస్తూ సోమవారం న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి అధికార గృహంలో భారతదేశ మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ శివ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం, తిరుమల తిరుపతి స్వామి వారి విగ్రహం, ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రపతి శివ కుమార్ చేస్తున్న కార్యక్రమల గురించి 30నిమిషాలకు పైగా చర్చించారు. రైతుల కోసం శివ అగ్రి క్లినిక్ ద్వారా చేస్తున్న వీడియోస్, నిరుపేదలకు చేసిన మిగులు ఆహార పంపిణీ, అవయవధానం వంటి విషయాలు తెలిపారు. అనంతరం దేశంలో ఒకటే దేశం ఒకటే ఎన్నికలు పై చర్చించారు. రానున్న రోజుల్లో రాజకీయాల్లో, దేశ సేవలో యువత పాత్ర ఎలా ఉండాలని మాట్లాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ అవార్డు గ్రహీత బిసతి భరత్, విశాలాక్షి ఫౌండేషన్ నీలయ్ అగర్వాల్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో.. భారీ అగ్ని ప్రమాదం

• రూ.50 లక్షల పైగా ఆస్తి నష్టం
• సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
• ఆదుకుంటామని హామీ







నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అప్నా బజార్ దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు షాప్ యజమానులు తెలిపారు. సుభాష్ నగర్ కాలనీలో ఉంటున్న అప్నా బజార్ ఆయిల్ డిపో, కంప్యూటర్ రిపేరింగ్ షాప్‌లో తెల్లవారుజామున 3గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్లు షాప్ యజమాని భావిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం జరిగిందని షాప్ యజమాని రఘు తెలిపారు. దుకాణంలో మంటలు చెలరేగిన విషయం గమనించిన స్థానికులు వెంటనే యజమానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకొని చూసేసరికి మంటలు ఎగిసి పడుతుండడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. అగ్నిమాపక సిబ్బంది అరగంట తర్వాత రావడంతో అప్పటికే వస్తువులు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి.

అక్కడికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. చేయడంతో 3గంటల సమయం వరకు వచ్చి మంటలను అదుపు చేశార న్నారు. ఆ సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోయేలా అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. సిబ్బంది స్పందించదాంతో ప్రాణనష్టం జరుగలేదని, ఆస్తి నష్టం రూ.40 నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుందని చెప్పారు . ఎక్కువగా పైన ఉన్న షాప్‌లో ల్యాప్టాప్స్, కంప్యూటర్ హార్డ్ డిస్కులు, కంప్యూటర్ పరికరాలు, రిపేరు వంటి లాప్ టాప్లు చాలా ఉన్నాయని, అవి అన్ని పూర్తిగా కాలిపోయాయని తెలిపారు.

- అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ..

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అప్నా బజార్ దుకాణాలలో అగ్ని ప్రమాదం జరిగి భారీగా ఆస్తి నష్టం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సంఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రఘు, రాకేష్‌ను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, నాని యాదవ్, గోరేటి శ్రీనివాసులు నాయకులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

• ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి జూపల్లి


కొల్లాపూర్ రూరల్..


కల్వకుర్తి టౌన్..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ముస్లింలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొల్లాపూర్‌లోని ఖాదర్ పాషా ఈద్గాలో రంజాన్ సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకుని ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందన్నారు.

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు కొత్త బట్టలు ధరించి పట్టణంలోని పలుచోట్ల ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. పలువురు ముస్లిం మత పెద్దలతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

- ముస్లింలకు ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే

రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈద్ ముబారక్ చెప్పారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పారు. ఆయన వెంట పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ యాదవ్, నాని యాదవ్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

చారకొండ : మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. నెల రోజులు ఉపవాసాలు సోమవారం ముగియడంతో ముస్లింలు 'ఈద్-ఉల్-ఫితర్' పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదు వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రేమ దయ సహనం సంతోషాల కలయికనే రంజాన్ పండుగని తెలిపారు. ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, అల్లా అందరికీ శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలని ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, జేసీపీ వెంకటయ్య, గణేష్, శివ ముస్లింలు ఖలీల్, యూసఫ్, రసూల్, ఇమ్రాన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి సామరస్యం నెలకొంటాయని ఇమామ్ రషీద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వున్నా ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్థనలను పురస్కరించుకొని ఆయన సందేశం ఇచ్చారు. వందలాదిమంది ముస్లింలు ప్రార్థనలకు హాజరయ్యారు. నమాజ్ అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఈద్గా వద్దకు తరలివచ్చి ముస్లింలకు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రంజాన్ పవిత్రత విశిష్టత గురించి చర్చించారు. ముస్లిం మతస్థులకు అత్యంత ముఖ్యమైనది రంజాన్ పండుగ. ముస్లింలు నెలపాటు నియమాలతో కూడిన కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి ఈ నెలలో వారు అధికంగా దానధర్మాలు చేస్తారని కొనియాడారు. రంజాన్ మాసంలో చేసే దానాలకు అధిక ప్రాముఖ్యత ఉందని ఈ దానాల్లో రెండు రకాలున్నాయనీ జకాత్, ఫిత్రా, జకాత్ అంటే ముస్లిం మతస్థులు తమ సాంవత్సరిక ఆదాయం, ధనంలో 2.5 శాతం డబ్బు అవసరమున్న, పేదవారికి సాయం చేయాలనీ ఈ జకాత్‌ను రంజాన్ నెలలో లెక్కగట్టి చెల్లిస్తారని వారు పేర్కొన్నారు. ఫిత్రా దానధర్మాలు ఫిత్రా ధార్మిక విధానం కింద అభాగ్యులకు, పేదవారికి దానం చేస్తారనీ తిండి, బట్టలకు నోచుకోని వారికి వీరు సాయం చేస్తారనీ దేవుడు తమకిచ్చిన జీవితం, సుఖసంతోషాలకు కృతజ్ఞతగా ముస్లింలు లేనివారికి ఈ దానం చేస్తారన్నారు. దేవుడు తమకిచ్చిన జీవితం, సుఖ సంతోషాలకు కృతజ్ఞతగా ముస్లిం సోదరులు లేనివారికి ఈ దానం చేస్తారు. ఈ ఫిత్రాదానంలో గోధుమలు కానీ, ఆహార ధాన్యములు కానీ, ధనాన్ని కానీ పంచిపెడతారు. ఈ దానం కుటుంబ సభ్యుల తరపున ఇంటిపెద్ద చేస్తారు. ఈ దానాల ద్వారా బంధాల నుంచి విముక్తి చెంది అల్లాను చేరుకుంటామని ఇస్లాం మతస్థుల విశ్వాసం. జీవితంలో చేసిన చెడు తలంపులు, పలికిన అసత్యాలు, చేసిన పాపాలు రంజాన్ నెల దానధర్మాల ద్వారా నశించిపోతా యని పలువురు అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, కొత్త వెంకటేష్, జోగు శేఖర్, రమాకాంత్ తదితరులున్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో సోమవారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు రంజాన్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు.ఈ సందర్భంగా ముస్లింలకు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్ ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు ముస్లింలకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ నాయకులున్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్ష అనంతరం ఆదివారం సాయంత్రం చంద్రుడి దర్శనం కావడంతో జరుపుకునే పవిత్రదినం ఈద్ ఉల్ పితర్ రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజినేపల్లి మండలంతో పాటు పాలెం, గంగారం, మంగనూర్, ఖానాపూర్, వడ్డెమాన్, వట్టెం, గౌరారం తదితర గ్రామాల్లో రంజాన్ పురస్కరించుకొని సోమవారం ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒక్కరిని ఒక్కరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్‌రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మంగి విజయ్, చీర్లం బాలస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు, ముక్తార్, పాలెం మాజీ సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ చికొంద్ర రాములు, జయకృష్ణలు ముస్లింలను ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : మతసామరస్యానికి ప్రతిగా ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోవడం సోదర భావాన్ని నెలకొల్పినందుకు అన్ని మతాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో జరిగే రంజాన్ పండుగకు ముస్లింలు ఆహ్వానించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని మైబు సాలు దర్గా దగ్గరికి వెళ్లి ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లింలను ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ లౌకిక రాజ్యమని సర్వ మతాలు సమానమని అందరం సోదరభావంతో మెలుగుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో సర్వ మతాలకు ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మండలం పరిధిలోని పెద్దకర్పాముల, యాపట్ల, మరికల్, చంద్రకల్, పెద్దకొత్తపల్లి గ్రామాలలోని ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా ఈదుగా దగ్గరికి వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు, హిందువులను ఆలింగనం చేసుకొని సర్వ మతాలు సమానమని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి.సత్యం, వెన్నచర్ల మాజీ ఎంపీటీసీ రవికుమార్, మరికల్ మాజీ సర్పంచ్ కృష్ణవేణి రాములు, మరికల్ కాంగ్రెస్ యువ నాయకులు, నరేంద్రచారి, కొల్లే ఈశ్వర్,ముస్లిం నాయకులు హబీబ్, ఫక్రుద్దీన్, జహంగీర్, ఆజాం, ఫరీద్, బాలమియా, రఫీ, ముక్తార్, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలో సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు నల్ల బ్యాడ్జీలు చేతికి కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. రంజాన్ వేడుకలలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రావు, ఇమ్రాన్, ఉమర్ పాషా, యాహియా పాల్గొన్నారు.


బిజినపల్లి..


పెద్దకొత్తపల్లి..


తెలకపల్లి..


చారకొండ..


కోడేరు..


తిమ్మాజిపేట..

కొరటికల్‌లో ఉద్రిక్తత

• అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లను అడ్డుకున్న పోలీసులు
• నిర్మాణానికి అనుమతి లేదంటూ పూడ్చేశారు
• అనుమతి పొందిన తర్వాత పనులు ప్రారంభించాలి : పోలీసులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై నాగర్‌కర్నూల్ జిల్లా, ఉప్పునుంతల మండలంలోని కొరటికల్ గ్రామంలో రోజురోజుకు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 28న గ్రామమంలో ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం అభ్యంతరాలు వ్యక్తమైన సందర్భంగా పర్మిషన్ కోసం స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఆయన కూడా స్పందించకపోవడంతో ఈ నెల 29న కేవీపీఎస్, వివిధ దళిత సంఘాలతో అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు



గ్రామంలో చర్చ వేదిక ఏర్పాటు చేశారు. అప్పుడు మిగతా వారు ఎవరు రాకపోవడం ఎలాంటి అభ్యంతరం లేకుండా సమస్య సద్దుమణిగిందని విగ్రహ ఏర్పాటుకు ఏర్పాట్లు చేసి పనులు మొదలుపెట్టారు. సోమవారం పనులు నిలిపివేయాలని అచ్చంపేట సీఐ రవీందర్, స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీసులు నిర్మాణ స్థలం వద్దకు వచ్చి ఇక్కడ పర్మిషన్ లేదని ఇక్కడ పనులు నిలిపివెయ్యాలని పోలీసులు తెలిపినట్లు విగ్రహ నిర్వహకులు తెలిపారు. కొందరు అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, దళిత సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం అడ్డుకోవడానికి శివాజీ విగ్రహం ఏర్పాటుకు పన్నాగాం పన్ని దళితులకు, ఇతరులకు గొడవలు సృష్టించే కుట్రలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మంగళవారం కొరటికల్ గ్రామానికి కేవీపీఎస్ జిల్లా నాయకులు రానున్నట్లు మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఇప్పటికైనా సమస్యను పొడిగించకుండా ఏలాంటి అడ్డంకులు లేకుండా విగ్రహ నిర్మాణానికి అందరూ తోడ్పాటు అందించాలని దళిత సంఘాల నేతలు, విగ్రహ నిర్మాణ యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు చింతల నాగరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సౌట కాశిం తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మరికల్

వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలోని తీలేర్ దగ్గర సోమవారం అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు బాటసారులకు, ప్రయాణికులకు బాసటగా నిలుస్తాయని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. తీలేరు స్టేజ్ దగ్గర మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తీలేరు స్టేజి వద్ద గత 40 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వేసవికాలంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. బాట సారులు, ప్రయాణికులు, ప్రజలు ఉచితంగా ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేవతమ్మ ఎంపీటీసీ సునీత, రవి కుమార్, రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ శివరాములు, శ్రీనివాస్ ,ఆంజ నేయులు, కుర్మన్న గౌడ్, బజారప్ప, ప్రభాకర్, సలీం, వెంకటేష్, అనిల్, రామచంద్రయ్య, గొల్లకృష్ణయ్య, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

బీ.ఆర్.ఎస్‌లో చేరిక



నవతెలంగాణ - దామరగిద్ద

నారాయణపేటపేట జిల్లా కేంద్రంలోని బీ.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దామరగిద్ద మండలం మొగుల్మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాదాపు 30 మంది సోమవారం బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద బీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంకృషితో ఎదగాలి

- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజు



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

యువత తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రతిభ కలిగిన వాటిని ఉపయోగించి భవిష్యత్తులో ఎదగాలని జిల్లా ఫోటో గ్రాఫి వీడియోగ్రఫీ శ్రీ మిత్ర ఫోటో స్టూడియో రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తమ తోటి ఫోటోగ్రాఫర్ మల్లేష్ అనే యువకుడు నూతన ఫోటో ఆల్బమ్, డిజైనింగ్ షాపును ఏర్పాటు చేయగా మల్లేష్ ఆహ్వానం మేరకు జిల్లా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ సంఘం నాయకుడు శ్రీ మిత్ర ఫోటో స్టూడియో రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఫోటోగ్రఫీ, వీడియోగ్ అదేవిధంగా మండలంలోని అందరి ఫోటోగ్రాఫర్లతో పరిచయం ఏర్పరచుకొని ఫోటో ఎడిటింగ్ విధానంలో నూతన టెక్నాలజీని ప్రదర్శిస్తూ ఫోటోగ్రాఫర్లందరికీ చేరువవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలం ఫోటోగ్రాఫర్ మద్దిలేటి, సలేశ్వరం, లింగం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు ఎస్ఐగా యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు



పెబ్బేరు నూతన ఎస్ఐగా యుగంధర్ రెడ్డి సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. పెద్ద మందడి మండలం ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై పెబ్బేరుకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ఆఫీసుకు అటాచ్ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డికి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఉగాది పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వరరావు సహాయ సహకారాలతో వృషభ రాజుల బండలాగుడు పోటీలు, ట్రాక్టర్ రివర్స్ స్లో బైక్ రైడింగ్, గ్రామ స్థాయి పోటీలను నిర్వహించారు. సోమవారం వృషభ రాజుల బండలాగు పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన కే బంగారయ్యకు 10000 రూపాయలు, రెండవ బహుమతి గెలుపొందిన నక్క రాజు జట్టుకు రూ. 5 వేలు, మూడో బహుమతి గెలుపొందిన చెన్నయ్య జట్టుకు మూడువేల రూపాయలు నగదును బహుమతులను తాలూకా జూపల్లి యువసేన నాయకులు శుభ రాజేశ్వరరావు అందజేశారు. అలాగే ట్రాక్టర్ రివర్స్ గేర్లో పోటీలో మొదటి బహుమతిగా రూ. 2000 రూపాయలు, రెండో బహుమతి ఆరేపల్లి బాలరాజుకు రూ.1500 రూపాయలను, స్లో బైక్ రైడింగ్ పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన సింగారం కృష్ణకు రూ.2000లు ఎస్ శివశంకర్‌కు రూ.1500 రూపాయలు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆరేపల్లి అర్జున్ యాదవ్ బోడ శేషయ్య ఆంజనేయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు పాటు మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పద్మ పరశురాముడు మాజీ ఎంపీటీసీ నారాయణరావు వడ్డే వెంకటయ్య , కాంగ్రెస్ మండల సీనియర్ నాయకుడు గోపాల్ రావు యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్. బోడ శేషయ్య , బోయ కురుమయ్య , ఎస్. ఆంజనేయులు , దవడ రాజు , టీ. మల్లేష్, టీ. రాముడు , గంగయ్య , వెంకటేశ్వరరావు, డీ. రాముడు, మల్లేష్ , శేఖర్ , కాసిం , హనుమంతు దౌడ రవి టీ మల్లేష్ కుసుమాకర్ రావు , శంకర్, బోయ రాజు , శ్రీ కృష్ణ ఎస్ మల్లేష్, పీ. నాగరాజు , ధనస్సు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు , అభిమానులు పాల్గొన్నారు.



శివకాల బైరవ ఆధ్యాత్మిక పాట.. పోస్టర్ల ఆవిష్కరణ


- కే.రాజ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

శివకాల బైరవ ఆధ్యాత్మిక పాటకు సంబంధించిన పోస్టర్‌ను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే.నాగరాణి ఆధ్వర్యంలో శివ కాల బైరవ ఆధ్యాత్మిక పాటను ఇటీవల నారాయణపేటలో చిత్రీకరించారని తెలిపారు. ఈ పాట ప్రజల మన్ననలు పొందడంతో పాటు పాటను రచించి దర్శకత్వం వహించిన కె.నాగరాణి బృందానికి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. నారాయణపేటలో ఉన్న కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు పోలీస్ పటేల్ మధుసూదన్ రెడ్డి, శివరాజ్, రుద్రా రెడ్డి, ఎం.సంతోష్, హనుమంతు, నరసింహనాయుడు, వై.సంతోష్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా... రంజాన్ వేడుకలు



నవతెలంగాణ - నారాయణపేట

నెలరోజులపాటు ఉపవాసాలు ముగించుకొని సోమవారం రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ పండగ సందర్భంగా నారాయణపేట పట్టణంలోని బాహార్ పేట వీధిలో గల బువ్వమ్మ గుట్ట ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు పండుగ (నమాజ్) ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు కే.రాజకుమార్ రెడ్డి తదితరులు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈద్గాల దగ్గర పోలీసు బందోబస్తు ..

రంజాన్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లాలో ఈద్గాల వద్ద, ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది. రంజాన్ పండుగ సందర్భంగా డీఎస్పీ ఎన్. లింగయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - మరికల్

రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం మత పెద్దల బోధన మౌలానా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రార్థన ముగించుకుని బయలుదేరుతున్న ముస్లిం సోదరులకు ఎస్ఐ రాములు మాట్లాడుతూ హిందూ, ముస్లింలు బాయ్ బాయ్ అంటూ కలిసి ఉండాలని, ముస్లిం సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసం ఉండి శాంతి సామ్రమష్యానికి నిలయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ కు మార్, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కే అంజనేయులు, గొల్ల కృష్ణయ్య, కురవ దండు రాములు, బి వీరన్న, సూర్య ప్రకాష్ ,ఎల్ రాములు, బొంత మొగిలి అన్న, పొలముని రామకృష్ణ, పెంట మీద సత్యన్నా, పీ. రామక్రిష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లం బాడీ తిరుపతయ్య, శెట్టి వీరబసంతో ,మాజీ సర్పంచ్ కె గోవర్ధన్, వైస్ ఎంపీపీ రవికుమార్ సూరటి శ్రీనివాసులు, రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - మక్తల్

ఈ పవిత్రమైన రంజాన్ మాసం అద్భుతమైన మీ జీవితంలో చేదు అనుభవాలను తొలగించి.. ముమ్ముందు మంచి అవకాశాలతో పాటు మంచి జ్ఞాపకాలను తీసుకు రావాలని కోరుకుంటూ మీ జీవితంలో కొత్త వెలుగును నింపి, కుటుంబంలో శాంతిని తీసుకురావాలని మనసారా కోరుకుంటూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిష్ట రెడ్డి , మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డంపల్లి హనుమంతు , కోళ్ల వెంకటేష్ , చంద్రకాంత్ గౌడ్ కట్టా సురేష్ , గణేష్ కుమార్, ఏ రవికుమార్, డైరెక్టర్లు శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి , గోలపల్లి నారాయణ, కావలి తాయప్ప , వాకిటి హనుమంతు , కావలి రాజేందర్ , కల్హారి గోవర్ధన్ , మిస్కిన్ నాగరాజు, కావలి అంజనేయులు , చెన్నయ్య గౌడ్ , మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



నారాయణపేటలో..

నవతెలంగాణ - దామరగిద్ద

నారాయణపేట జిల్లా దామర గిద్ద గ్రామం ముస్లింలకు ప్రవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర ముస్లిం మైనారిటీ సోదరులు రంజాన్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిద పార్టీల నాయకులు ముస్లింసోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

గట్టు కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఉన్న గ్రామాలు రంజాన్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ ప్రజలు ముస్లిం పెద్దలు,పిల్లలు రంజాన్ పండుగ జరుపుకున్నారు.

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి ఆయా గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో ముస్లింసోదరులకు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మండలాధ్యక్షుడు మోతీలాల్, పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్టా వెంకటయ్య గౌడ్, శేఖర్, పుల్లయ్య తదితరులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నవాబుపేట

నవపేట్ మండల పరిధిలోని చౌడూరు గ్రామం ఆమ్లెట్ విలేజ్ రంగంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి ఆసిఫ్ రంజాన్ పండగ సందర్భంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ ,బిజెపి యువకులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విందు భోజనాలలో పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి ఆసిఫ్ కుటుంబానికి సత్య విష్ట ధర్మాచరణ దానధర్మాలు ఉపవాస దీక్షలతో పవిత్రంగా రంజాన్ మాసం ముగించుకొని తమ పవిత్రతను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీనివాస్ యాదవ్ , సుదర్శన్ , లక్ష్మణ్ యాదవ్, సత్యం ఆంజనేయులు గౌడ్ , అభిరాం, శేఖర్ యాదవ్ , బంక సుధాకర్, ఆసిఫ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.



గట్టులో..



మక్తల్‌లో..



వెల్దండలో..



దామరగిద్దలో..



మరికల్‌లో..



నవాబుపేటలో..

పూలే విగ్రహావిష్కరణకు బీసీలంతా తరలి రావాలి

- బీసీనాయకులు గంగనమోని కిరణ్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆయా గ్రామాల నుంచి బీసీలంతా ఏకమై తరలి రావాలని బీసీ నాయకులు గంగనమోని కిరణ్ కోరారు. మండల కేంద్రంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ తో కలిసి సోమవారం విగ్రహా ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. మండల బీసీ కమిటీ నాయకులు, పూలే విగ్రహా ఆవిష్కరణ కమిటి నాయకులు సమన్వ యంతో మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలంతా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు హాజరయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేపట్టాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు తమ జీవితాలనే త్యాగం చేసిన పుణ్యదంపతులని అలాంటి మహాత్ముడు పూలే విగ్రహ ఆవిష్కరణను పండుగలా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. విగ్రహా ఆవిష్కరణకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, మేదావులు, ప్రొఫెసర్లు, రాజకీయ నాయకులు హాజరవ్వనున్నట్లు తెలిపారు వారి వెంట విగ్రహా ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్‌గౌడ్, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్కొండ రఘుబాబు, కాంగ్రెస్ మండల అధ్యకుడు మిద్దె రాములు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యకుడు అల్లోజి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యకుడు భగవంత్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, డీసీసీ ఉపాధ్యకుడు బంగారి పర్వతాలు, నరేందర్ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్, ఎమార్పీఎస్ జిల్లా నాయకుడు దశరథం, గంగనమోని రాములు, అనిల్ గౌడ్, బీసం గోపాల్, జి.వెంకటయ్య, సట్ల కృష్ణయ్య, చిన్నయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన వడ్ల మహేష్, గడ్డం సుభాష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ దృష్టికి తీసుకొని వెళ్లగా వారి వెంటనే స్పం దించి బాధితులకు మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను మంజూరు చేయించారు. అట్టి చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, శ్యాంసుందరావు వడ్ల మహేష్‌కు రూ.60,000 రూపాయల చెక్కును, బేడ బుడగ జంగం గడ్డం సుభాష్‌కు రూ. 60,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఆపద సమయంలో మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కులను అందజేసినందుకు వీరికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగుల శ్రీనివాస్ రెడ్డి, తగిలి వెంకటస్వామి, గడ్డం నరహరి, ఉప్పరి హుస్సేన్, గడ్డం యాదగిరి, బోయ బాల్ నారాయణ,పెబ్బేటిమల్లయ్య,గడ్డంకుమార్,సెంట్రింగ్‌లక్ష్మయ్య పాల్గొన్నారు.